# చీర తెచ్చిన మార్పు



"ఏమండీ! మిమ్మల్నే. నా మాట కాస్త వినిపించుకుంటారా" చదువుతున్న పేపర్ లాక్కుంటూ అడిగింది భర్తను సునీత.

"ప్రొద్దున్నే మొదలెట్టావ్! చెప్పేదేదో త్వరగా చెప్పు. పేపర్ చూసుకోవాలి." అన్నాడు కాస్త చిరాగ్గా సుందర్.

"నేనన్నా, నా మాటలన్నా మీకు చిరాగ్గానే ఉంటుంది. ఏదో సరదాపడి పండక్కి పట్టుచీర కొంటారేమో అని అడుగుదామనుకుంటే, ఆదిలోనే హంసపాదు అన్నట్లు మూతి ముడుస్తున్నారుగా. దేనికయినా అదృష్టం ఉండాలి. పెళ్ళి చేసుకోగానే సరా, సరదాలు తీరనప్పుడు, ఏమనుకుని ఏం లాభం...."విసురుగా లేచి రాబోయింది సునీత.

"నీతా! డియర్. కాస్త ఆగండి." అంటూ చేయిపట్టి మరీలాగాడు సుందర్.

"ఉఁ!" అంటూ కుర్చీలో కూర్చుంది ప్రక్కనే సునీత.

"ఈసారి ఫెస్టివల్ అడ్వాన్సు రానీ. తప్పకుండా నువ్వడిగిన పట్టుచీర కొనిస్తాను. దానికింత కోపమయితే ఎలా? నేనేమన్నా కొనివ్వనన్నానా. ఈ వారంలో అడ్వాన్సు రావచ్చు. అయినా పండగ యింకా చాలా రోజులుందిగదా! అన్నట్లు నిన్న మీ ఫ్రెండ్ వచ్చినట్లుంది. విశేషాలేమిటి?" టాపిక్ మార్చాలని అడిగాడు సుందర్.

"ఆఁ! వచ్చింది లెండి. తనే మహా 200 రూపాయలు పెట్టి చీరకొన్నానని చూపించాలని మరీ వచ్చింది. ఉన్న 10 నిమిషాలూ ఆ చీర గురించి,

టి. లక్ష్మి

## వినతి

‘వనిత ’కు ప్రచురణ కోసమని కథలు, వ్యాసాలూ గేయాలూ మొదలైనవి పంపేవారు కొన్ని విషయాలను గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాము. కథలు, వ్యాసాలూ సాధ్యమైనంత క్లుప్తంగా వుండాలి. పేజీకి ఒక్కవైపునే సిరాతో శుభ్రంగా, తెలిసేలా–రాయాలి. ప్రతి రచనపైనా, వారి పేరు, పూర్తి చిరునామా వుండాలి. అది ఏ రచన అయినాసరే, అది తమ సొంతం అని, దేనికీ అనుసరణ, మక్కీ కాదని, దీంతోపాటే ఇంకొక పత్రికకు కూడా పంపలేదనీ–హామీ పత్రం రాసి ఇవ్వాలి. ప్రతి రచనతోపాటు, తమ చిరునామా రాసివున్న కవరును స్టాంపులతో సహా జతచేసి, పంపితేగాని, సమాధానం ఇవ్వడానికిగాని, రచన తిప్పిపంపడానికిగాని వీలుండదు. రచనల పరిశీలనకు కనీసం మూడు మాసాలైనా వ్యవధి కావలసివుంటుంది. ఈలోగా, ‘రచన ఏమైంది?’ అని ఉత్తరాలు రాయడంవల్ల ప్రయోజనం వుండదు. (రచన ప్రచురింపబడే పక్షంలో, ముందుగానే రచయిత్రులకు తెలియజేయబడుతుంది) ఈ చిన్న విషయాలను గుర్తుంచుకుని, మాతో సహకరించవలసిందిగా రచయిత్రులను కోరుతున్నాము.

—వ. సం

వాళ్ళ ఆయన గురించి ఒకటే గొప్పలు....చెవులు చిల్లులుపడేలా. నేను మాత్రం తక్కువ తిన్నానా ఏం? మా ఆయన కూడా ఈసారి పండక్కి పట్టు చీర తెస్తానని చెప్పారని చిన్న అబద్ధం ఆడేశాను. దానికోసమయినా మీరు చీరకొనక తప్పదు. నేనా పట్టుచీర కట్టుకుంటే గాని దాని పొగరణగదు. ‘పండగ పర్చేజింగ్స్ అయినాయా’ అంటూ సాగదీస్తూ అడిగింది. పెద్ద తను ముందుకొన్న దని, ఎవరూ కొనలేరని కాబోలు. ఏమండీ చీర కొంటారు గదా – పాపకు, బాబుకు రెడిమేడ్‌వి తీసేస్తే సరి. దీపావళికి మంచివే తీశాము కదా! ఏమంటారు?" అంటూ అడుగుతున్న సునీత కేసి అదోరకంగా చూస్తూ–‘‘అలాగేలే! అడ్వాన్సు రానీ. అయినా పట్టు చీర ఉంటేగాని పండగ వెళ్ళదా ఏం.’’ అన్నాడు సుందర్.

‘‘పండగ వెళ్ళినా, నేను బయటికి వెళ్ళలేను.... అంతే! అయినా పెళ్ళయిన తర్వాత 100 రూపాయలు పెట్టి చీరకొన్నారా! పెద్ద మాట్లాడతారు.’’

‘‘300 రూపాయల జీతగాణ్ని పెళ్ళి చేసుకుని 100 రూపాయల చీరపై ఆశలు పెట్టుకోవటం ఆకాశానికి నిచ్చెన వేసినట్లే అవుతుంది. పోనీలే. సరదాపడుతున్నావుగా, చూద్దాం’’

‘‘నేను చదువుతానంటే చదివించక స్కూలు ఫైనలు కాగానే మూడు ముళ్ళు వేయించారు. లేకపోతే నేనూ డిగ్రీ సంపాదించుకుని నాకాళ్ళపై నేను నిలబడగలిగేదాన్ని. మీరన్నట్లు గొంతెమ్మ కోరికలు కోరటం నాదే పొరపాటు’’ కోపంగా లేచి వెళ్ళిపోయింది సునీత.

వెళుతున్న సునీత కేసి చూసి నిట్టూరుస్తూ ‘‘నేను మాత్రం ఏమి చేసేది? నాకూ ఎంతో కొనాలనీ చేయాలనీ ఉంది. పెద్ద కొడుకుగా పుట్టడం వల్ల బాధ్యత పైబడటం వల్ల తమ్ముళ్ళ చదువులకీ, చెల్లెళ్ళ పెళ్ళికీ డబ్బు చూసి చూసి వాడవలసి వస్తోంది. సునీత అన్నది నిజమే. పెళ్ళయ్యాక ఒక్క చీర ఖరీదయినది కొనలేదు. పాపం! ఆశపడుతోంది....కొంటేసరి. ఆ మోజూ తీరుతుంది. నామాటా దక్కుతుంది." అనుకుంటూ పేపర్ తిరగేయసాగాడు సుందర్.

*

‘‘సునీతా!’’ అంటూ వచ్చింది సుజాత చేతిలో పాకెట్‌తో.

‘‘బహుకాల దర్శనం! దారి తప్పావా’’ అంటూ పలకరించింది సునీత.

‘‘ఈమధ్య ఊళ్ళో లేనుగా! నిన్ననే వచ్చాను. పండగ బట్టలవి తీసేశావా’’ అడిగింది సుజాత కూర్చుంటూ.

‘‘ఆఁ! తీసినట్లే ఉంది. ఏదో పాకెట్ తెచ్చావు. ఏం చీర కొన్నావేం!’’ అంటూ పాకెట్ విప్పింది సునీత.

‘‘ఏదోలే! 30 రూపాయలని కాటన్ సారీ తీసుకున్నాను. ఈ రోజుల్లో 60 రూపాయలు పైన పెడితే కాని మంచి చీర రాదు. నాకు ఒక్కదానికే 60 రూపాయలు ఖర్చుపెడితే ఎలా? పండక్కి అత్తగారు కూడా వస్తున్నారు. ఆవిడతో పాటు ఆయన చెల్లెళ్ళిద్దరూ వస్తున్నారు. వాళ్ళకీ కొనాలి కదా! ఏదో మనమే సర్దుకోవాలి. రాక రాక వస్తున్నారు. వాళ్ళకి కాస్త మంచి బట్టలు కొనాలి. అమ్మా వాళ్ళూ వచ్చేటపుడు పాతిక రూపాయలిచ్చారు. అదిసరేలే! మీ వారేం తీయబోతున్నారు నీకు?’’ అడిగింది సుజాత.

‘‘ఫెస్టివల్ అడ్వాన్సు యిస్తారట. పట్టుచీర తీసిస్తానంటున్నారు. ఎన్నాళ్ళనుంచో ఆశపడుతున్నాను. ఎరుపు రంగులో పట్టుచీర కొనుక్కోవాలని. ఎప్పటికి తీరుతుందో ఏమో? అన్నట్లు చెప్పటం మరిచాను. సురేఖ బెనారస్ చీర తీసుకుంది తెలుసా? ఇవాళో రేపో మీ యింటికి వస్తుంది చూడు. చాలా బాగుంది చీర మాత్రం. దేనికయినా పెట్టి పుట్టాలి, ఏమంటావ్?’’

"ఏమంటాను? చేసుకున్న వారికి చేసుకున్నంత! అయినా ఎంత డబ్బుపెట్టి కొన్నా సురేఖ కట్టుకుంటే ఏం బాగుండదు. పైగా చీరకున్న అందం పోతుంది కూడా. నువ్వు కట్టే చీరలు సాదావే అయినా అందంగా ఉంటుంది. అయినా....ఏ చీర అయితేనేం! ఏదో కట్టుకుంటే పోలే—అని నాకు మాత్రం అదే అనిపిస్తుంది. మగవాళ్ళని సాధించి కొనిపించుకున్నా దానివల్ల ఒరిగేదేమిటి? సురేఖ సంగతే తీసుకో! ఆవిడ పోరుపడలేక, ఆవిడ కోర్కెలు తీర్చలేక వాళ్ళాయన అడ్డదారి పట్టాడు. యిదివరకున్న మంచి పేరు కాస్తా పోయింది. పైగా ఈమధ్య పబ్లిక్‌గానే మొదలు పెట్టాడట. అలా సంపాదించక పోతేనేం! నాకు మాత్రం యిష్టంలేదు సుమా. మగవాళ్ళు అవినీతి పరులవటానికి ఆడవాళ్ళే కారణమంటే ఏమో అనుకున్నాను కాని, నిజమే అనిపిస్తోంది. ఏమంటావ్! నా పాలసీ–సంతృప్తే సంపద.’’

‘‘ఏమో బాబూ! ఆవిడ అందర్నీ మరీ తీసి పారేస్తుంది. మొన్నీమధ్య వచ్చినపుడు ఎంత గొప్పలు చెప్పిందని....వినలేక చచ్చాననుకో. ఆవిడలా మాట్లాడుతుంటే ఉండబట్టలేక, నేనూ ఈసారి పట్టుచీర కొంటున్నానని చెప్పేశాను.

ఆవిడ కోసమయినా చీరకొనాలి. లేకపోతే రేపు ఏ పేరంటంలోనయినా ఎలిస్తే నలుగురిలో పరువు తీస్తుంది. ఏమిటో .... నలుగురికీ భయపడాల్సిన బ్రతుకయిపోయింది.''

'' అదే! ఎందుకు భయపడాలి. ఎవరికున్నది వాళ్ళకుంటుంది. ఒకళ్ళకోసం ఒకళ్ళు బరుకుతున్నామా ఏం? ఏమోబాబూ! నాకలా అంటే అసహ్యం. అయినా అనవసరంగా మూడో మనిషి గురించి మనలో చర్చలెందుకు గాని, సాయంకాలం షాపింగ్ వెళ్దాం....తీరుతుందా?''

'' ఓ! అలాగే వెళ్దాంలే. కాస్సేపీ మేగజైన్ తిరగేస్తూ ఉండు. యిప్పుడే వస్తా'' నంటూ వంటయింటి వైపు వెళ్ళింది సునీత.

*

ఫెస్టివల్ అడ్వాన్సు అందుకుని సంతోషంగా చూశాడు. పాపం! చాలా బాధలో ఉన్నట్లున్నాడు. ఈ అడ్వాన్సులో సగం యిచ్చేస్తే, సునీతకి చీర కొనడం ఎలా! కొనకపోతే ఏమయినా ఉందా. ఏం చేయాలి? చీర యిపుడు కాకపోయినా మరెపుడయినా కొనుక్కోవచ్చు. కాని పోయిన ప్రాణం తిరిగిరాదు. మనిషిగా నీ కర్తవ్యం మరిచిపోకు'' అంతరాత్మ హెచ్చరించింది.

'' రామయ్యగారు! తీసుకోండి ఈ అడ్వాన్సు. ముందు మీ అబ్బాయి సంగతి చూసుకోండి. ధైర్యంగా ఉండండి. ఫరవాలేదు'' అంటూ సానుభూతిగా ఓదారుస్తూ డబ్బు ఇచ్చాడు.

''నీ మేలు ఈ జన్మలో మరిచిపోను. నీ డబ్బు ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా యిచ్చేస్తాను. వస్తాను....సుందరం'' అంటూ సంతోషంగా వెళ్ళిపోతున్న రామయ్యకేసి జాలిగా చూస్తూ యింటిదారి పట్టాడు సుందర్.



గుడ్డలకు బటన్లు కుట్టాక, అందులోని దారపు పోగులకు రంగులేని నైల్‌పాలిష్ పూస్తే బటన్లు ఎంతో కాలం మన్నుతాయి.

షాపుకెళ్ళాలని మేనేజర్‌ని అడిగి పర్మిషన్ తీసుకున్నాడు సుందర్.

'' సుందరం! ఒకసారిలా వస్తావూ'' అని రామయ్య పిలవగానే—

'' ఏం కావాలండీ'' అడిగాడు సుందర్.

'' సుందర్! నీవో సహాయం చేసి పెట్టాలి. నేను నీ తండ్రిలాంటివాణ్ణనుకో. మా అబ్బాయికి కేన్సర్. ఆపరేషన్ చేయటానికి అర్జంటుగా రెండువేలు కావలసి వచ్చింది. కాస్త డబ్బు సర్దుతావని....వేరే ఎవర్నయినా అడుగుదామనుకున్నాను. నీ అంత ఆత్మీయుడు మరెవరూ నాకు లేరు. మా అబ్బాయికి వెంటనే ఆపరేషన్ చేయాలి లేకపోతే....వాడు పోతే మేము వీధిన పడతాము. ఏదో వాడు, నేనూ సంపాదించబట్టి మా సంసారం గుట్టుగా సాగుతోంది. సహాయం చేయగలవా'' దీనంగా అర్థిస్తున్న రామయ్యకేసి

ఈ రోజు ఆయనతో చెప్పెయ్యాలి. తనకు పట్టుచీర కొనవద్దని! సుజాత చెప్పినట్లు లేనిపోని ఆడంబరాలెందుకు? ఐనా రాత్రి కల తలచుకుంటే భయంగా ఉంది. తన చీర కోసం ఆయన లంచం తీసుకున్నట్లు పిచ్చి పిచ్చిగా వచ్చింది. అమ్మో! అదే నిజమయితే, ఉహుఁ! ఎన్నటికి ఆలా కాదు. ఆయనకి ఆఫీసులో ఎంత మంచి పేరు! ఛ. వెధవ చీర లేకపోతే పోయింది. అనవసరంగా ఆయన్ని బాధ పెట్టాను. ఏ చీర కట్టుకుంటే రోజులు వెళ్ళవుగనుక! అసలు ఈసారి చీర తీసుకోకుండా. పిల్లలకే మంచివి తీస్తేసరి. ఇలా ఆలోచించుకుంటూ మాటిమాటికి సుందర్ రాకకోసం వీధివైపు చూడసాగింది సునీత.

'' సునీతకు ఏం చెప్పాలి. ఎలా చెప్పాలి.'' అని ఆలోచించుకుంటూ ఇంటివేపు రాసాగాడు సుందర్. *

## తొలి 'వనితా' జనరల్ జి.ఎ.రామ్



కుమారి జి. ఏ. రామ్ భారత సైన్యంలో 'జనరల్' పదవి స్వీకరించిన తొలి వనితగా ఇటీవల వార్తలకెక్కారు. ఆమె భారత సైన్యం ప్రధాన కార్యాలయంలోని మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌కు తొలి డైరక్టరు కూడా.

ప్రపంచం మొత్తం మీద అమెరికా, ఫ్రాన్సు దేశాలలో మాత్రమే స్త్రీలు సైన్యంలో 'జనరల్' పదవికి ఎదిగారు. ప్రస్తుతం భారతదేశం కూడా ఈ ఘనత సాధించింది.

మేజర్ జనరల్ రామ్ 1975 అక్టోబరు 30 నుంచీ బ్రిగేడియర్ స్థాయిలో 'మేట్రన్ ఇన్ చీఫ్'గా పని చేశారు. ఆగస్టు 27న ఆమె జనరల్‌గా పదవి స్వీకరించారు.

56 సంవత్సరాల కుమారి రామ్ 1944 లో భారత సైన్యపు నర్సింగ్ సర్వీస్‌లో లెఫ్టినెంటుగా చేరారు.